# పక్షుల్లో మాత్రమే కనిపించే ప్రత్యేక దృష్టి లక్షణం?

1. కిన్నెరసాని పక్షి సంరక్షణ కేంద్రం ఎక్కడ ఉంది?
   ఎ) కర్నూలు బి) మహబూబ్‌నగర్
   సి) ఖమ్మం డి) ఆదిలాబాద్
2. మంజీర పక్షి సంరక్షణ కేంద్రం ఉన్న జిల్లా?
   ఎ) నల్గొండ బి) రంగారెడ్డి
   సి) ఖమ్మం డి) మెదక్
3. ఏ జీవుల శరీరంలో అధిక ఉష్ణోగ్రత ఉంటుంది?
   ఎ) పాములు బి) ఏనుగు
   సి) పక్షులు డి) కీటకాలు
4. అమీబియాసిస్ వ్యాధి దేని ద్వారా వ్యాపిస్తుంది?
   ఎ) కలిషిత నీరు
   బి) కలిషిత వాయువు (గాలి)
   సి) దోమలు
   డి) రక్త మార్పిడి
5. స్పంజికలు అని పిలిచే జంతువులు ఏ వర్గానికి చెందుతాయి?
   ఎ) సిలెంటరేటా బి) ప్రోటోజోవా
   సి) పోరిఫెరా డి) చేపలు
6. బోదకాలు వ్యాధి కారకం?
   ఎ) బ్యాక్టీరియా బి) వైరస్
   సి) దోమలు డి) గుండ్రటి పురుగులు
7. మరుగుదొడ్లు వినియోగించడం ద్వారా ఏ వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చు?
   ఎ) అతిసార బి) పోలియో
   సి) టైఫాయిడ్ డి) పైవన్నీ
8. ఏ జీవుల్లో వాయు నాళాలు శ్వాస అవయవా లుగా పని చేస్తాయి?
   ఎ) మానవుడు బి) తేలు
   సి) కీటకాలు డి) పక్షులు
9. జెల్లీ చేపలు ఏ వర్గానికి చెందినవి?
   ఎ) చేపలు బి) ఎకైనోడర్మేటా

సి) క్షీరదాలు డి) సిలింటరేటా

10. 'కోరల్'లో ఉండే పదార్థం?

ఎ) సిలికా బి) మెగ్నీషియం క్లోరైడ్

సి) కాల్షియం క్లోరైడ్ డి) జింక్ క్లోరైడ్

11. రోళ్లపాడు పక్షి సంరక్షణ కేంద్రానికి చెందిన ప్రత్యేక పక్షి?

ఎ) గుడ్లగూబ బి) కలివికోడి

సి) నెమలి డి) కోయిల

12. వీటిలో నిజమైన చేప?

ఎ) కటిల్‌ఫిష్ బి) సిల్వర్‌ఫిష్

సి) క్రేఫిష్ డి) డాగ్‌ఫిష్

13. వీటిలో ఆహారాన్ని నమిలే సామర్థ్యం ఉన్న జంతువు?

ఎ) కోడి బి) పాము

సి) ఆవు డి) పైవన్నీ

14. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా కనిపించే 'కాలా అజార్' వ్యాధి ఏ సూక్ష్మజీవి ద్వారా వ్యాప్తిచెందుతుంది?

ఎ) వైరస్ బి) ప్రోటోజోవా

సి) బ్యాక్టీరియా డి) శిలీంద్రాలు

15. ఈగల ద్వారా వ్యాపించే వ్యాధి?

ఎ) అమీబియాసిస్ బి) డయేరియా

సి) టైఫాయిడ్ డి) పైవన్నీ

16. తక్కువ సమయంలో ఎక్కువగా వ్యాపించే వ్యాధిని ఏ విధంగా పిలుస్తారు?

ఎ) ఎండమిక్ బి) క్రానిక్

సి) అక్యూట్ డి) ఎపిడమిక్

17. ప్రపంచంలో రెండో పెద్ద పక్షి ఈము బర్డ్‌ను మాంసం, ఇతర అవసరాలకు భారతదేశానికి దిగుమతి చేసుకొని పెంచుతున్నారు. సహజంగా ఇది ఏ ప్రాంతానికి చెందింది?

ఎ) కెనడా బి) బ్రెజిల్

సి) ఆస్ట్రేలియా డి) దక్షిణాఫ్రికా

18. వీటిలో యూరియాను విసర్జించే జీవి?

ఎ) వానపాము బి) కప్ప

సి) మానవుడు డి) పైవన్నీ

19. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపక్షి 'పాలపిట్ట' శాస్త్రీయ నామం?

ఎ) పావోక్రిస్టేటస్

బి) కొరాషియస్ బెంగాలెన్సిస్

సి) కార్వస్ స్ప్లెండెన్స్

డి) జోర్డాన్ కర్సర్

**20. మొదటి బహుకణ జీవిగా దేన్ని పరిగణిస్తారు?**

ఎ) ప్రోటోజోవా బి) పోరిఫెరా

సి) సిలెంటరేటా డి) మానవుడు

**21. ఏ వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి డై ఇథైల్ కార్బజమైన్(డీఈసీ) మందును వాడతారు?**

ఎ) క్షయ బి) కుష్టు

సి) బోదకాలు డి) ఎయిడ్స్

**22. ఆభరాణాల్లో వాడే పగడాలను ఉత్పత్తి చేసే జీవులు?**

ఎ) సిలెంటరేటా బి) చేపలు

సి) ఆల్చిప్పలు డి) తాబేలు

**23. భారతదేశంలో పూర్తిగా నిర్మూలించిన వ్యాధి?**

ఎ) మశూచి బి) గినీవార్మ్ వ్యాధి

సి) కుష్టు డి) పైవన్నీ

**24. 'టెట్రాసైక్లిన్' అనే యాంటిబయాటిక్ మందును కనుగొన్న శాస్త్రవేత్తలు?**

ఎ) హరగోబింద్ ఖొరానా

బి) సర్ రొనాల్డ్ రాస్

సి) డాక్టర్ ఎల్లా ప్రగడ సుబ్బారావు

డి) అలెగ్జాండర్ ప్లెమింగ్

**25. ప్రధానంగా ఏ అవసరాల కోసం గాంబూ సియా చేపను పెంచుతారు?**

ఎ) నీటిని శుభ్రం చేయడానికి

బి) నీటిపై నుంచి నూనె తెట్టును తొలగించడా నికి

సి) దోమల సంఖ్యను నియంత్రించడానికి

డి) నీటి మెక్కలను తొలగించడానికి

**26. పంట పొలాలకు ఎక్కువ నష్టాన్ని కలిగించే కీటకం దశ?**

ఎ) గుడ్డు

బి) లార్వా (గొంగలి పురుగు)

సి) ప్యూపా (కోశస్థ దశ)

డి) ప్రౌఢదశ

27. 'రాట్ ఫ్లీ' అనే కీటకం ఏ వ్యాధిని వ్యాపింప జేస్తుంది?

ఎ) బోదకాలు బి) కుష్టు

సి) ప్లేగు డి) డయేరియా

28. జన్యు శాస్త్ర పరిశోధనల్లో ఎక్కువగా ఉపయో గించే కీటకం?

ఎ) దోమ బి) తూనీగ

సి) పండ్లఈగ డి) సాధారణ ఈగ

29. వీటిలో క్షీరదం?

ఎ) సముద్ర దోసకాయ

బి) సముద్ర గుర్రం

సి) సముద్ర ఆవు డి) పెంగ్విన్

30. 'ఫిబ్రాయిన్' వ్యాధి ప్రధానంగా ఏ పరిశ్రమను దెబ్బ తీస్తుంది?

ఎ) ఉన్ని బి) పట్టు

సి) కాటన్ డి) రేయాన్

31. 'కాక్సీడియాసిస్' వ్యాధి ఏ పెంపకాన్ని దెబ్బ తీస్తుంది?

ఎ) గొర్రెలు బి) పట్టు పురుగులు

సి) కోళ్లు డి) చేపలు

32. ఆభరాణాల్లో ఉపయోగించే ముత్యాలను ఉత్పత్తి చేసే జీవులు ఏ వర్గానికి చెందుతాయి?

ఎ) అనిలిడా బి) ఆర్ద్రోపోడా

సి) మొలస్కా డి) చేపలు

33. వీటిలో విషరహిత సర్పం?

ఎ) సముద్ర సర్పం బి) రాచనాగు

సి) రాటిల్ సర్పం డి) అనకొండ

34. ఏ వ్యాధికి మందును తయారు చేయడానికి తేనె టీగ విషాన్ని ముడి సరుకుగా ఉపయోగిస్తారు?

ఎ) క్షయ బి) కలరా

సి) కీళ్ల నొప్పులు డి) కండ్లకలక

35. ఇప్పటికే అంతరించిన డో-డో ఏ దేశ జాతీయ పక్షి?

ఎ) ఫిలిప్పిన్స్ బి) సింగపూర్

సి) మలేషియా డి) మారిషస్

36. వీటిలో స్నేక్ యాంటి వీనం తయారీ కేంద్రం?

ఎ) సెంట్రల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్- కసూలి

బి) సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యు లర్ బయాలజీ-హైదరాబాద్

సి) ఇండియన్ ఇమ్యూనలాజిక్స్- హైదరా బాద్

డి) సెంట్రల్ డ్రగ్ రిసెర్చ్ సెంటర్- లక్నో

**37. వీటిలో భారతదేశంలో లేని సర్పం?**

ఎ) పైతాన్ బి) రక్తపింజర

సి) కోరల్ సర్పం డి) అనకొండ

**38. పక్షుల్లో మాత్రమే కనిపించే ప్రత్యేక దృష్టి లక్షణం?**

ఎ) మోనాక్యులర్ బి) మైనాక్యులర్

సి) మెజాయిన్ డి) టెలిస్కోపిక్

**39. సాధారణంగా పక్షులు ఏ ప్రదేశాల్లో ఎక్కువగా కనిపిస్తాయి?**

ఎ) కొండలు ఎక్కువగా ఉండే

బి) చెట్లు ఎక్కువగా ఉన్న

సి) నీరు లభ్యమయ్యే సహజ ప్రదేశాలు

డి) ఎడారులు

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 సి | 2 డి | 3 సి | 4 ఎ | 5 సి |
| 6 డి | 7 డి | 8 సి | 9 డి | 10 సి |
| 11 బి | 12 డి | 13 సి | 14 బి | 15 డి |
| 16 డి | 17 సి | 18 డి | 19 బి | 20 బి |
| 21 సి | 22 ఎ | 23 డి | 24 సి | 25 సి |
| 26 బి | 27 సి | 28 సి | 29 సి | 30 బి |
| 31 సి | 32 సి | 33 డి | 34 సి | 35 డి |
| 36 ఎ | 37 డి | 38 డి | 39 సి | |